ISKCON


# Bhakti Vriksha



## APPLY BHAGAVAD GITA INTO YOUR LIFE

## WEEK 2:

## Reincarnation



# శ్రీ గురు ప్రణామ

ఓం అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా
చక్షుర్ ఉన్మీలితం యేన తస్మై శ్రీ గురవే నమః

***I was born in the darkest ignorance, and my spiritual master opened my eyes with the torch of knowledge. I offer my respectful obeisances unto him.***


# శ్రీల ప్రభుపాద ప్రణతి

నమ ఓం విష్ణు-పాదాయ కృష్ణ-ప్రేష్ఠాయ భూతలే ! శ్రీమతే
భక్తివేదాంత-స్వామిన్ ఇతి నామినే !!

నమస్తే సారస్వతే దేవే గౌర-వాణీ-ప్రచారిణే ! నిర్విశేష-శూన్యవాది-
పాశ్చాత్య-దేశ-తారిణే!!

***I offer my respectful obeisances unto His Divine Grace A.C. Bhaktivedanta Swami Prabhupada, who is very dear to Lord Krishna on this earth, having taken shelter at His lotus feet.***

***Our respectful obeisances are unto you, O spiritual master, servant of Sarasvati Gosvami. You are kindly preaching the message of Lord Chaitanya deva and delivering the Western countries, which are filled with impersonalism and voidism.***




# శ్రీ పంచ-తత్వ మహామంత్ర

(జయ) శ్రీ కృష్ణ చైతన్య
ప్రభు నిత్యానంద
శ్రీ అద్వైత గదాధర
శ్రీ వాసాది గౌర భక్తవృంద



హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ రామ రామ హరే హరే



# Ice breaker



**Share about what you are looking for in life.**



1. మీరు ఎప్పుడైనా, మరే విధమైన ఆత్మసాక్షాత్కారం సభకు హాజరయ్యారా? అయితే మీ అనుభవాన్ని తెలుపండి ?
2. ఈ కార్యక్రమంలో మీరు ఏ విభాగమును ఎక్కువగా ఇష్టపడుతున్నారు? ఎందుకు?

# Kirtana



(జయ) రాధా-మాధవ (జయ) కుంజవిహారీ
(జయ) గోపి-జన-వల్లభ (జయ) గిరివరధారీ
(జయ) యశోదానందన, (జయ) వ్రజజనరంజన,
(జయ) యమునా-తీర వన-చారీ

# నామామృతము

*కలియుగమునందు ఏకైక గత్యంతరము*



ఈ యుగమునందు జనులు అత్యంత అల్పాయుష్కులుగానూ మరియు ఆధ్యాత్మిక జీవనమును అర్థం చేసుకొనుటలో మందమతులుగానూ ఉందురు. యదార్థానికి మానవ జీవితము ఆధ్యాత్మిక విలువలను అర్థం చేసుకొనుటకు ఉద్దేశించబడినది. ఈ యుగమునందు ఉన్న ప్రతి ఒక్కరును శూద్రులై ఉండుట వలన ఎవ్వరును ఆసక్తి కనబరచుటలేదు. జనులు జీవితపు పరమార్థాన్ని విస్మరించినారు.



# నామామృతము CONTD>>

"మంద" అను పదమునకు అర్థము "నెమ్మది" మరియు "చెడ్డది" - రెండూనూ. ఈ యుగమునందు ప్రతి ఒక్కరు చెడుగానీ, నెమ్మదిగా గానీ లేక రెండిటియొక్క కలయికగా గానీ అయి ఉందురు. జనులు దురదృష్టవంతులుగానూ మరియు అనేమైన విషయములతో కలత చెందిన వారుగా ఉందురు. శ్రీమద్భాగవతమనుసారము తుదకు వర్షములు ఉండవు. దాని పర్యావసానముగా ఆహారమునకు కరువు సంభవించును. ప్రభుత్వములు సహితము అత్యంత భారమైన పన్నులను వసూలు చేయును. ఈ యుగముయొక్క లక్షణములను గూర్చి శ్రీమద్భాగవతమునందు వివరించబడిన భవిష్యవాణి ఇప్పటికే కొంత వరకూ అనుభవములోనికి వస్తున్నది.

# నామామృతము CONTD>>

हरे कृष्ण हरे कृष्ण
कृष्ण कृष्ण हरे हरे
हरे राम हरे राम
राम राम हरे हरे॥

కలియుగము అత్యంత దుఃఖభూయిష్ఠమైన యుగమై ఉండుట వలన స్వయముగా శ్రీ కృష్ణుడేయైన చైతన్య మహాప్రభువు ప్రతి ఒక్కరిని కేవలము హరే కృష్ణ అని జపించమని సలహా ఇచ్చినారు.

*హరేర్నామ హరేర్నామ హరేర్నామైవ కేవలం ।*
*కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతిరన్యథా ॥* (చై.చ. ఆది 17.21)

ఈ కలియుమునందు ఆధ్యాత్మిక పురోగతికి భగవన్నామము, భగవన్నామము, భగవన్నామము తప్ప మరొక మార్గము లేదు. మరొక మార్గము లేదు. మరొక మార్గము లేదు.

(బృహన్నారదీయ పురాణము)



## పునరావృత్తి

ఒకేరోజు ఒకే సమయములో ఇద్దరు శిశువులు జన్మించారు. మొదటి శిశువు తల్లిదండ్రులు సంపన్నులూ, విద్యావంతులు. వారు సంతానం కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు. వారికి పుట్టిన శిశువు మగపిల్లవాడు. ఆ శిశువు ఆరోగ్యంగా, ఆకర్షకంగా, అందంగా వున్నాడు. అతనికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది. ఇక రెండవ శిశువు సంగతి - వాడు మొదటి శిశువు కంటే పూర్తిగా విరుద్ధమైన పరిస్థితులలో పుట్టాడు. వాడు తల్లి గర్భంలో ఉండగానే భర్త ఆమెను వదిలి వేశాడు. దారిద్ర్యంలో బాధపడుతున్న తల్లి అనారోగ్యంగా పుట్టిన ఆ పిల్లవాడిని పెంచడం ఏమంత ఆహ్లాదకరంగా లేదు. వానికి భవిష్యత్తు అంతా దుఃఖమే. దుఃఖాన్ని అధికమించడం ఏమంత తేలిక కాదు.

## పునరావృత్తి CONTD>>

ప్రపంచం ఇటువంటి వైరుదాలతో నిండివుంది. ఘోరమైన అసమానతలు ఇలాంటి ప్రశ్నలనే రేకెత్తిస్తాయి. "విధి ఇంత అన్యాయంగా ఎలా ఉంటుంది? జార్జి మేరీల కొడుకు పుట్టు గ్రుడ్డి కావడానికి వాళ్ళు చేసిన పాపం ఏమిటి? వారు మంచివారు. భగవంతుడు నిర్దయుడు!"

అయితే పునర్జన్మ సిద్ధాంతం మన జీవితాన్ని మరింత విశాలమైన దృక్పదం అనగా నిత్యత్వ దృష్టితో చూసే అవకాశాన్ని కలిగిస్తుంది. నిత్యత్వ దృష్టితో చూస్తే మన స్వల్ప జీవితకాలం మన అస్తిత్వానికి ఆది కాదు. అనంతమైన కాలంలో మన జీవిత కాలం కేవలం ఒక మెరుపు వంటిది. అనాదిగా జీవాత్మ జీవన ప్రయాణం సాగుతూ వస్తుంది. మతానుష్టాన పరాయణుడుగా కనిపించే వ్యక్తి కూడా చాలా కష్టాలు అనుభవిస్తూ ఉండడానికి కారణం ఈ జన్మలో కానీ, పూర్వ జన్మలో కానీ చేసిన పాపాల ఫలితం అని అర్థం చేసుకోవచ్చును.

'ఇటువంటి విశాలమైన విశ్వజనీన న్యాయ దృష్టితో చూస్తే ప్రతీ జీవి తన కర్మకు తానే బాధ్యుడు అని బోధపడుతుంది. మనం ఆచరించే కర్మలు బీజాలు వంటివి. మొదట కర్మలు ఆచరించడం. అంటే బీజం నాటడం జరుగుతుంది. కాలక్రమేణా అవి ఫలాలనిస్తాయి.











## పునరావృత్తి CONTD>>



అవి జీవునికి కష్టాలను గాని సుఖాలను గాని కలిగించవచ్చు. వాటి ప్రభావం వలన అతడు తన ప్రవర్తనను మెరుగు పరచుకోవచ్చు. లేదా పూర్వం కంటే మరింత పశుప్రాయుడైనా కావచ్చు.

ఒక మనిషి బుద్ధి పూర్వకంగా చట్టాన్ని ఉల్లంఘించి చెరసాలలో పడుతాడు. మరొక వ్యక్తి తన ఉదాత్తమైన సేవలకు ఫలితంగా సుప్రీంకోర్టు న్యాయవాది అవుతాడు.

ఇటువంటి ప్రత్యేకమైన సౌకర్యం మానవ జన్మకు మాత్రమే ఉంది. ఒక వ్యక్తి ఈ జన్మలోను, గత జన్మలోను ఆవరించిన పాప కృత్యాల వలన కష్టాలు అనుభవింప నిర్ణయింపబడినా, కృష్ణ చైతన్య మార్గాన్ని అనుసరించడం వలన ఆ పూర్వ కర్మను మార్చుకోవచ్చును. ఈ పరిణామ క్రమంలో మానవ జన్మ సిద్ధించిన వ్యక్తి మధ్యస్థ దశలలో ఉంటాడు. ఈ దశనుంచి జీవుడు పసతాన్నైనా పొందవచ్చును. లేదా పునర్జన్మ నుంచి విముక్తినైనా పొందవచ్చును.

# పునరావృత్తి CONTD>>

ఒక జీవి తన ప్రస్తుత జీవితంలో ఆధ్యాత్మిక పురోగతిని ఒక దశ వరకు సాధించిన, తర్వాత జన్మములో అతడు ఆ దశ నుండి కొనసాగడానికి అనుమతింపబడతాడు. కృష్ణుడు తన శిష్యుడైన అర్జునునితో ఇలా చెప్పాడు. "ఈ మార్గంలో నష్టం కాని, హాని కాని సంభవించదు. ఒక చిన్న ప్రయత్నం చేసినా, అది మనిషిని మిక్కిలి ప్రమాదకరమైన భయం (తరువాతి జన్మలో నీచమైన జన్మ ఎత్తడు) నుంచి కూడా రక్షిస్తుంది. (భ.గీ. 2-40)" ఈ విధంగా జీవుడు తిరిగి భౌతిక శరీరం ధరించవలసిన అవసరం తీరిపోయేటంత వరకు, ఆధ్యాత్మిక ప్రపంచంలోని తన నిజమైన పరమపదానికి చేరుకునేటంత వరకు అనేక జన్మల ద్వారా తన అంతర్జాతమైన ఆధ్యాత్మిక గుణాలను పెంపొందించుకుంటుంది.

**పునరావృత్తి, పునర్జన్మ సిద్ధాంతము**








## పునరావృత్తి CONTD>>



# పునరావృత్తి CONTD>>



## పునరావృత్తి CONTD>>

The soul may thus develop its inherent spiritual qualities through many lives, until it no longer has to reincarnate in a material body, until it returns to its original home in the spiritual world.



# పునరావృత్తి CONTD>>



# DISCOVERY



**కనుగొనండి :**

1. విభిన్న మానవుల జీవితములలోని సుఖదుఃఖములలో మనము గమనించు కొన్ని వైరుధ్యములను పేర్కొనండి.

# UNDERSTANDING



**అవగాహన :**

1. కొన్ని సమయములలో పుణ్య జనులు సహితము ఎందుకు దుఃఖములను అనుభవిస్తారు ?
2. ప్రతి వ్యక్తి తన స్వీయ కర్మకు ఎందుకు బాధ్యుడవుతున్నాడన్నది వివరించండి.
3. మన దుఃఖమును మరియు చెడు కర్మను మనము ఏ విధంగా అధిగమించవచ్చు ?
4. కృష్ణ చైతన్యమును అవలంబించుట వలన వచ్చు లాభములు ఏమిటి ?

# APPLICATION



అనువర్తనము :

1. పునర్జన్మయందు ఇప్పటి వరకు మీకు విశ్వాసమున్నదా ? ఎందుకు లేక ఎందుకు కాదు ?
2. మీ కర్మను మార్చుకోవాలనుకుంటున్నారా? అది సాధించుటకు కృష్ణ చైతన్యము మీకు సహాయపడుతుందని మీరు భావిస్తున్నారా? ఆ విధంగా ఎందుకు భావిస్తున్నారు ?




## ప్రచారమే సర్వసారము

**కృష్ణ చైతన్యమును ప్రచారము చేయుటయే జీవులయందు నిజమైన కరుణను కలిగియుండుట**

'కృష్ణ చైతన్యమునందు జీవుడు అభివృద్ధిని పొంది ఇతరుల పట్ల కరుణను కలిగి ఉండి మరియు అతని ఆత్మ సాక్షాత్కారము యొక్క ఆధ్యాత్మిక జ్ఞానము పరిపూర్ణమైనదయి ఉండునప్పుడు, అతడు తక్షణమే భౌతిక జీవనపు బంధము నుండి ముక్తిని పొందుతాడు".

# <u>ప్రచారమే సర్వసారము</u>

**కృష్ణ చైతన్యమును ప్రచారము చేయుటయే జీవులయందు నిజమైన కరుణను కలిగియుండుట**

ప్రతి ఒక్క జీవుడు ఆత్మ సాక్షాత్కారమునందు పురోగతిని సాధించాలనుకుంటే అతడు ఇతర జీవుల పట్ల కరుణను కలిగి ఉండవలెనని ఈ శ్లోకములో "ఇతర జీవుల పట్ల కరుణను కలిగి ఉండుట" అను అర్థము కలిగిన **"దయా జీవేషు"** అన్న పదము సూచిస్తున్నది. అనగా అతడు పరిపూర్ణుడై తనను కృష్ణుని సనాతన దాసునిగా తన స్వీయ స్థితిని అర్థం చేసుకున్న పిదప అతడు ఈ జ్ఞానమును తప్పక ప్రచారము చేయాలి. దీనిని ప్రచారము చేయుటయే జీవులయందు నిజమైన కరుణను కలిగి ఉండుట. ఇతర రకములైన మానవతా కార్యక్రమములు తాత్కాలికముగా శరీరమునకు లాభమును చేకూర్చును గానీ, నిజానికి జీవుడు ఆత్మ స్వరూపుడైనందు వలన తుదకు అతని ఆధ్యాత్మిక జీవనమునకు సంబంధించిన జ్ఞానమును ఒసగుట ద్వారా మాత్రమే అతడికి నిజమైన కరుణను చూపవచ్చును.

***శ్రీమద్భాగవతము 4-29-1బి***

# 1.Offer food to Their Lordships and 2. chant Maha Mantra



# శ్రీ వైష్ణవ ప్రణామ

వాఞ్ఛా కల్పతరుభ్యశ్చ
కృపా-సింధుభ్య ఏవ చ
పతితానామ్ పావనేభ్యో
వైష్ణవేభ్యో నమో నమః



# Thank You

